



# ఇద్దరు తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ గా

**కమెలియా–రోమానియా**

**సంపాదకుని సందేశం :** ఈ వారం మిషన్ పొలపు కథ రొమేనియాలోని మాసియాలో ఉన్న సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ ప్రాథమిక పాఠశాలకు సంబంధించినది. క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుక అని కూడా పిలువబడే ఈ త్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలలో కొంత భాగం ఈ పాఠశాలకు వినియోగించబడును.

రొమేనియాలోని మాసియాలో ఉన్న సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ పాఠశాలలోని ప్రిన్సిపాల్ కార్యాలయానికి ఒక విద్యార్థి తల్లి వచ్చింది. ఆమె “నేను నా భర్తకు విడాకులు ఇస్తున్నాను, మరియు నేను ఇప్పుడు వేరే నగరానికి మారాను. మా కొత్త ఇంటి నుండి ఈ పాఠశాలకు చాలా దూరం, రోజూ ప్రయాణం చేయడం వీలుపడదు. అందుచే నా కుమారుడిని మీ పాఠశాల నుండి తీసివేయడానికి వచ్చాను,” అని ఆమె చెప్పింది.

తల్లి తన ఎనిమిదేళ్ల కొడుకు ఆంటోనియోను ప్రభుత్వ పాఠశాలకు మార్చాలను

కుంటుందని విని ప్రిన్సిపాల్ కమెలియా విచారపడింది. ఆమెకు , ఆ తల్లిని ఒక ప్రశ్న అడగాలని అనిపించింది.“మీరు మీ భర్తను తీసుకుని నన్ను కలుసుకోవడానికి తిరిగి రాగలరా?” అని ఆమె అడిగింది.అందుకు ఆ విద్యార్థి తల్లి ఒప్పుకుని, కొద్దిసేపటి తర్వాత తన భర్తతో తిరిగి వచ్చింది.

ప్రిన్సిపాల్ కమెలియా వారితో మాట్లాడుతూ, “ మీరు విడాకులు తీసుకోవడం మీకు చాలా పెద్ద నష్టం. మీ కుమారుడు ఆంటోనియో తన తల్లిదండ్రులను కోల్పోతాడు, మరియు అతను తన పాఠశాలను కూడా కోల్పోతాడు” అని చెప్పింది.ఆంటోనియో తల్లి తమ పెళ్లి గురించి చాలా కలత చెందింది, మరియు ఆమె విడాకులు కావాలని పట్టుబట్టింది.అయితే, తండ్రి మాత్రం కలిసి ఉండటానికి సుముఖత వ్యక్తం చేశారు.

వారిద్దరూ క్రమం తప్పకుండా చర్చికి వెళ్ళరని ప్రిన్సిపాల్ కమెలియాకు తెలుసు, కనుక ఆమె బైబిల్ నుండి కొన్ని వాక్యాలను వారితో మాట్లాడింది. దేవుడు ఏదేను తోటలో వివాహాన్ని ఏర్పరచాడని, మరియు ఆయన విడాకులను వ్యతిరేకిస్తాడని ఆమె చెప్పింది. ఆమె యేసు చెప్పిన మాటలను ప్రస్తావించింది.

“కాబట్టి దేవుడు జతపరచిన దానిని మనుష్యుడు విడదీయకూడదు” (మత్తయి 19:6).“విడాకులు దేవుని ప్రణాళికలో భాగం కాదు.ఇది సాతానుడి పథకం. ఎందుకంటే వాడు కుటుంబాలను నాశనం చేయాలనుకుంటున్నాడు. విడాకులు తీసుకున్న తల్లి లేక తండ్రి సమాజము యొక్క సవాళ్లను ఒంటరిగా ఎదుర్కోవడం చాలా కష్టమని వాడికి

తెలుసు” అని ప్రిన్సిపాల్ కమెలియా చెప్పింది. ఆమె మాటలను తల్లిదండ్రులు ఇద్దరూ శ్రద్ధగా విన్నారు.

ప్రిన్సిపాల్ కమెలియా కు ఒక ఆలోచన వచ్చింది. ఆమె తన మాటలను కొనసాగిస్తూ, “ మీలో మీరు వాదించుకోవడం మానేసి, ఒకరిలో ఒకరికి నచ్చిన విషయాలను చెప్పడానికి ప్రయత్నించండి. మీ భార్యలో మీకు నచ్చిన విషయాల గురించి ఆలోచించండి. ఆమెలో ఉన్న మంచి గుణాలు ఏమిటి?సారి వాదన

మీ భర్తలో ఉన్న మంచి గుణాలు ఏమిటి? ఆయనలో మీకు నచ్చిన విషయాలు ఏమిటి?” అని వారిని అడిగారు.ఆంటోనియోను పాఠశాల నుండి బదిలీ చేసే విషయంపై తుది నిర్ణయాన్ని వాయిదా వేయడానికి తల్లి అంగీకరించింది. అయితే కొన్ని రోజుల తరువాత, ఆంటోనియో తల్లి భర్తతో మరొక సారి వాదన పెట్టుకొని ఆమె ప్రిన్సిపాల్ కమెలియా ఆఫీస్ లోకి హడావుడిగా వచ్చింది.

“నా భర్తకు ఉద్యోగం లేదు, ఆయన దగ్గర తగినంత డబ్బు లేదు. ఆయన కుటుంబాన్ని పోషించలేడు. ఆయనకు మాపై ఆసక్తి లేదు.”అని ఆమె మండిపడింది. ఆమె విడాకులు తీసుకుని, ఆంటోనియోను ఆ పాఠశాల నుండి తీసుకువెళ్ళాలని నిశ్చయించుకుంది. ప్రిన్సిపాల్ కమెలియా ఆంటోనియో తల్లి ఆందోళన పట్ల సానుభూతి చూపారు, కానీ ఆమెను ఓపికగా ఉండమని కోరారు. రొమేనియాలోని ఆ ప్రాంతంలో ఉద్యోగాలు దొరకడం కష్టమని ఆంటోనియో తల్లికి కమెలియా వివరించారు.

ప్రిన్సిపాల్ కమెలియా చెప్పిన దాంట్లో నిజం ఉందని తల్లి గ్రహించింది. విడాకులు తీసుకోకూడదనే ఆలోచనకు ఆమె నెమ్మదిగా మొగ్గు చూపడం ప్రారంభించింది. ఆ తర్వాత, మరొక సారి వారి మధ్య వివాదం ఏర్పడినప్పుడు, ఆంటోనియో తండ్రి ప్రిన్సిపాల్ కమెలియాకు ఫోన్ చేశారు.

“కుటుంబాన్ని పోషించడానికి నా దగ్గర తగినంత డబ్బు లేదని, వారి అవసరాలు తీర్చడంపై నాకు ఆసక్తి లేదని నా భార్య పదే పదే చెబుతూనే ఉంది,” అని అతను అన్నాడు. ప్రిన్సిపాల్ కమెలియా, ఉద్యోగం కోసం వెతుకుతూనే ఉండమని అతనిని ప్రోత్సహించారు.

“మీరు మీ కుటుంబం పట్ల ఎంత అంకితభావంతో ఉన్నారో మీ భార్యకు నిరూపించడానికి, మీరు తప్పకుండా ఒక ఉద్యోగం సంపాదించాలి,” అని ఆమె చెప్పారు. అందుకు అతడు “అయితే ఏంటి? ఆమె చెప్పిందని మాత్రమే నేను పనికి వెళ్లాలా?”అని అన్నాడు. “అవును, మీ బిడ్డ అవసరాలు మీ భార్యకు బాగా తెలుసు. ఒక ఉద్యోగం వెతుక్కోండి. మీరు ఒక బిడ్డను పెంచాల్సి ఉన్నారు కదా. ఆ బిడ్డ బాధ్యత మీదే.” అని కమెలియా అన్నారు.

వారు గొడవపడిన ప్రతిసారీ, ఆంటోనియో తల్లి ప్రిన్సిపాల్ కమెలియా ఆఫీసుకు వచ్చేది, తండ్రి కమెలియాకు ఫోన్ చేసేవాడు. వారి గొడవలు ఎప్పుడూ డబ్బు గురించి, మరియు తండ్రి నిరుద్యోగం గురించే ఉండేవి. ప్రిన్సిపాల్ కమెలియా తల్లిని ఓపికగా ఉ ండమని, తండ్రిని ఉద్యోగం వెతుక్కోమని ప్రోత్సహిస్తూనే ఉండేది. ఆ గొడవల మధ్యలో, ఆ దంపతులు ప్రిన్సిపాల్ సలహా పాటించి, ఇంట్లో ఒకరి గురించి ఒకరు మంచి మాటలు చెప్పుకునేవారు.

ఆ తర్వాత ఆంటోనియో తండ్రికి ఫ్రాన్స్‌లో ఉద్యోగం వచ్చింది. ఆయన అక్కడికి వెళ్లిపోయి, రొమేనియాలో ఉన్న తన భార్యకు డబ్బు పంపడం మొదలుపెట్టాడు. ఇప్పుడు ఆంటోనియో తల్లి కి సంతృప్తిగా ఉంది, కానీ ఆమె తన భర్తను తలచుకుని బాధపడింది. ఒకప్పుడు తను విడాకులు ఇవ్వాలనుకున్న వ్యక్తి ఇప్పుడు తనకు మంచి స్నేహితుడు అయ్యాడు. రెండు సంవత్సరాల తర్వాత, ఆంటోనియోకు 10 ఏళ్లు ఉన్నప్పుడు, తల్లి అతన్ని పాఠశాల మాన్పించి, తన భర్తను కలుసుకొనుటకు ఫ్రాన్స్‌కు వెళ్లిపోయింది. ఫ్రాన్స్‌లో ఉన్నప్పుడు కూడా, వీరి కుటుంబం ప్రిన్సిపాల్ కమెలియాతో సంబంధాలు కొనసాగించింది. ఆంటోనియో ఆమెను తలచుకుని, క్రమం తప్పకుండా ఫోన్ చేయాలని పట్టుబట్టేవాడు.

ఆ కుటుంబం ఫ్రాన్స్‌లో ఒక చర్చిని కనుగొని, దానికి వెళ్లడం మొదలుపెట్టారని మరియు ఆంటోనియో తల్లిదండ్రులు ఒకరికొకరు మాత్రమే కాదు, దేవునికి కూడా మరింత దగ్గరవుతున్నారు అని ప్రిన్సిపాల్ కమెలియాకు తెలిసింది.

ఆంటోనియో ఒక ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతిలో చేరే సమయానికి వారి కుటుంబం రొమేనియాకు తిరిగి వచ్చింది. ఆంటోనియో ఎడ్వెంటిస్ట్ పాఠశాలకు తిరిగి వెళ్లాలని కోరుకున్నాడు, కానీ అక్కడ నాలుగవ తరగతి వరకు మాత్రమే ఉన్నది.

ప్రిన్సిపాల్ కమెలియా ఆ కుటుంబానికి మంచి స్నేహితురాలిగా ఉన్నారు. ఆంటోనియో తండ్రి పట్టణంలో కమెలియాను చూసినప్పుడల్లా, ఆయన నవ్వి, ““మిస్ కమెలియా, మీ వలననే నేను నా కుటుంబాన్ని కోల్పోలేదు. మీకు కృతజ్ఞతలు ” అని అంటాడు.

ఈ త్రిమాసము యొక్క 13 వ సబ్బాతు కానుకల లో కొంత భాగం, రొమేనియాలోని మాసియాలో ఉన్న సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ ప్రాథమిక పాఠశాల మరింత మంది పిల్లలను చేర్చుకొనునట్లు విస్తరించడానికి సహాయపడుతుంది. ధారాళముగా కానుకలను సమర్పించుటకు మీరు ప్రణాళిక కలిగియున్నందులకు మీకు కృతజ్ఞతలు.